విశాలాంధ్ర

గుంటూరు జిల్లా

రాష్ట్రానికి రూ.13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు

విశాలాంధ్ర-పొన్నూరు : రాష్ట్రానికి రూ.13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని, దీని ద్వారా రాష్ట్రంలో 6 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయని ఎమ్మెల్యే కిలారి రోశయ్య పేర్కొన్నారు. వైసీపీ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వ్యాపార దిగ్గజాలు విశాఖ వచ్చి పెట్టుబడులు పెడుతున్నారని ముఖ్యమంత్రి పారదర్శక పాలన వలన దేశంలో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు, వ్యాపారాలకు అనువుగా మారిందన్నారు. ఇదొక శుభపరిణామం అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రానివ్వకుండా ప్రతిపక్షాలు విశ్వ ప్రయత్నాలు చేశాయని, ఇది ప్రతిపక్షాలకు చెంపపెట్టు అని కిలారి రోశయ్య పేర్కొన్నారు. మీడియా సమావేశంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వాల్తేరు వీరయ్య అర్థశత దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని అన్నపూర్ణ థియేటర్లో మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య సినిమా అర్థశత దినోత్సవ వేడుకలు చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంకణాల శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళగిరిలోని అన్నపూర్ణ థియేటర్లో సినిమా 50 రోజుల వేడుకలు సందర్భంగా అభిమానుల మధ్యలో కంకణాల శంకర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కంకణాల శంకర్ మాట్లాడుతూ ఖైదీ నెంబర్ 150 సినిమా తర్వాత మళ్లీ అంతటి ఘన విజయాన్ని వాల్తేరు వీరయ్య సాధించిందని అన్నారు. మంచి సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారని ఈ సినిమా ద్వారా రుజువైందని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ డీలక్స్ మేనేజర్ కోదండం, చిరంజీవి అభిమాన సంఘం పట్టణ నాయకులు పీఆర్పీ శీను, నియోజకవర్గ నాయకులు వంశీ, కె.డేవిడ్, కె.రాంబాబు, ఈ.భాస్కరరావు, ఈ.పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

విశాలాంధ్ర-తెనాలి : దేశంలో ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగిన ధరలు పెంచడం బీజేపీ ప్రభుత్వ విధానం అయిపోయిందని సామాన్యుల నడ్డివిరిచేలా మళ్లీ గ్యాస్ ధరలు పెంచారని గుంటూరు జిల్లా యస్సి సెల్ అధ్యక్షుడు దారా రామకృష్ణ పేర్కొన్నారు. ఇప్పటికే పెట్రోల్ డీజిల్ ధరలు ఆకాశాన్ని తాకాయని, కాంగ్రెస్ హయాంలో గ్యాస్ ధర రూ.500లు ఉంటే ఈ రోజు బీజేపీ పాలనలో రూ.1150, రేపు మళ్లీ ఏదైనా రాష్ట్రంలో ఎలక్షన్ జరిగితే బిజెపి ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచువచ్చు ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక హోదా కల్పించాలని, విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బోస్‌రోడ్డు, ఇందిరాగాంధీ బొమ్మ వద్ద నిరసనలో భాగంగా బిజెపి ప్రభుత్వం దిష్టి బొమ్మలను దహనం చేశారు.

నేడు ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-తెనాలి : జై గౌడ ఉద్యమం ఆత్మీయ సమావేశం ఆదివారం సాయంత్రం 6 గంటలకు జగ్గడిగుంటపాలెంలో జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశానికి గౌడ సంఘీయులందరు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. జైగౌడ ఉద్యమం వ్యవస్థాపకుడు జాతీయ అధ్యక్షులు డా.వట్టికూటి రామారావు గౌడ్ పాల్గొనే ఆత్మీయ సమావేశానికి గౌడ సంఘీయులు, ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో తరలిరావాలని గౌడ సంఘం తెలిపింది. జగ్గడిగుంటపాలెంలోని రామాలయం వద్ద జరిగే ఈ సమావేశంలో రాజకీయ, గౌడ సంఘానికి సంబంధించిన పలు సామాజిక అంశాలు చర్చించుకుంటారని జిల్లా, రాష్ట్ర నాయకులు, యువకులు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో జైగౌడ ఉద్యమం నాయకులు చిట్టిబొమ్మ కిషోర్‌గౌడ్, మోర్ల రాజారావు, కాటం రవికుమార్, యార్లగడ్డ రవికుమార్, గుర్రం శ్రీనివాస్, యాసరపు లక్ష్మీనారాయణ, బండ శ్రీను, గిరిసాయి తదితరులు పాల్గొన్నారు.

సహాయం చేసే చేతులే మిన్న

విశాలాంధ్ర-తెనాలి : ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని సెయింట మథర్‌థెరిస్సా సందేశాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రపంచ స్థాయి ప్రార్థనా దినోత్సవం సందర్భంగా శనివారం స్వాధర్ హోం అంగలకుదురు, తెనాలి మాంటిస్సోరి హైస్కూల్ విద్యార్థులు సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు రూ.15000 శనివారం స్వాధర్ హోంకు మిషన్ 50 ప్రోగ్రామ్ ద్వారా వచ్చిన మొత్తంను అందజేశారు. ఆ సంస్థ ఇన్‌ఛార్జ్ హృదయమేరి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.జేమ్స్ మొరెలి, వైస్ ప్రిన్సిపాల్ జి.విజయ కుమారి, ఉపాధ్యాయులు శారద పాల్గొన్నారు.

NOTICE FOR SALE

నేను అనగా **డి. నాగసురేష్ బాబు S/o. రమేష్ దేవరకొండ** అడ్రస్ 3వ వార్డు, పొన్నూరు ఈ క్రింది షెడ్యూల్‌లో వ్రాసిన 200 గజముల నివేశ స్థలమును శ్రీమతి **కంతేటి భారతి W/o. శ్రీధర్ కంతేటి** విజయవాడ వారి యొద్ద నుండి రిజిష్టర్డ్ క్రయము ద్వారా పొందుటకు ఖరారు పడియున్నాను. సదరు షెడ్యూల్ ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు ఉన్నచో సక్రమమైన సాక్ష్యాధారములతో నాకు 7 దినములలోపు తెలియజే యగలరు.

V.షెడ్యూలు : గుంటూరు డి॥ పెదకాకాని సబ్ డి॥ కాజ గ్రామ పంచాయితీ యేరియాలో రైల్వే ట్రాక్‌కు తూర్పుగాయున్నా, నెం.6రు జాతీయ రహదారికి పడమరగా కాజ గ్రామ డోరు నెం : 7-34రు బాపతు ఇంటికి సమీపముగా వున్నటువంటి విక్రయ స్థలము వివరం :- కాజ గ్రామము తాలూకు డి॥నెం:149/1బిరు య.9-40సెంట్లు మింజుమలె లోగడ బొల్లా నాగేంద్రం గారి తాలూకు య.3-50సెంట్లు భూమిని ప్లాటులుగా విభజించి ఏర్పాటు చేయబడిన ప్లాటులలో ప్లాను దాఖలా ప్లాటు నెం.13రు బాపతు చ.గ.400లు స్థలము అయియుండి సదరు స్థలములో పడమర వైపున యీ రోజున నీకు, నేను విక్రయించి స్వాధీన పర్చిన విక్రయ స్థలమునకు **హద్దులు : తూర్పు :** ఈ రోజున మేము కొల్లూరు రాజ్యలక్ష్మి గారికి విక్రయించిన ఈ ప్లాటులోని తూర్పు వైపు భాగము హద్దు.అ.50-00లు. **దక్షిణం :** ప్లాను దాఖలా సదరు ప్లాటులోనికి రాకపోకల నిమిత్తము ఏర్పాటు చేయబడిన అ.30లు వెడల్పు గల రోడ్డు హద్దు.అ.36-00లు. **పడమర :** ప్లాను దాఖలా సదరు ప్లాటులలోనికి రాకపోకలు నిమిత్తము ఏర్పాటు చేయబడిన అ.24లు వెడల్పు గల రోడ్డు హద్దు. అ.50-00లు. **ఉత్తరం :** పేర్ల శివన్నారాయణ గారి స్థలము హద్దు. అ.36-00.లు

యీ హద్దుల మధ్యయున్న చ.గ.200లు రెండు వందల చదరపు గజములు లేక సరియగు చ.మీ. 167-23ర్లు శేరి మెరక ఖాళీ నివేశన స్థలము మాత్రము

వల్లపాటి ప్రసన్న, అడ్వకేట్, విజయవాడ
సెల్ : 9000770799

వెల్ఫేర్ సెంటర్‌లో హాస్పిటల్ నిర్మాణం చేపట్టాలి

సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు : కానుమానువారితోటలోని వెల్ఫేర్ సెంటర్‌లో హాస్పిటల్ నిర్మాణం చేపట్టాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ సెంటర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో శనివారం నిరసన చేపట్టారు. కోట మాల్యాద్రి మాట్లాడుతూ అడవిని తలపిస్తూ అసాంఘిక కార్యక్రమాలకు, హత్యలు, హత్యా ప్రయత్నాలకు నిలయంగా మారిన 15 ఎకరాల వెల్ఫేర్ సెంటర్‌ను వాకింగ్ ట్రాక్‌గా మార్చాలని ఏడేళ్లుగా సీపీఐ పోరాటం సాగించిందని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో అప్పటి కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ వెల్ఫేర్ స్థలాన్ని పరిశీలన చేశారని, అనంతరం డొంకరోడ్డులోని శ్రీ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి వచ్చిన అప్పటి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అప్పటి కలెక్టర్ ప్రభుత్వ సమగ్ర వైద్యశాలకు స్థలం కావాలని కోరగా స్పందించిన చంద్రబాబు వెల్ఫేర్ సెంటర్‌లోని ఆరు ఎక రాల స్థలాన్ని ప్రభుత్వ సమగ్ర వైద్యశాలకు కేటాయించా రని చెప్పారు. తరువాత అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి దానికి సంబంధించిన జీఓను విడుదల చేయడం సీపీఐ పోరాట ఫలితమేనని అన్నారు. అయితే స్థలం కేటాయించారే తప్ప ప్రభుత్వ సమగ్ర వైద్యశాల రోగులతో కిక్కిరిసిపోతున్న పరిస్థితుల్లో ఈ కేటాయించిన స్థలంలో నిర్మాణం ప్రారంభించడం మరిచారని అన్నారు. హాస్పిటల్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, అలాగే హాస్పిటల్‌కు కేటాయించింది పోను మిగిలిన స్థలంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ సెంటర్ చుట్టూ 10 ఎలక్షన్ డివిజన్ల ప్రజలు వాకింగ్ ట్రాక్ లేక ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే వెల్ఫేర్ సెంటర్‌లో ట్రాక్ ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. లేనిపక్షంలో పేద ప్రజలు నివాసాలకు ఆ ప్రాంతాన్ని ఆక్రమించే ప్రమాదం ఉందన్నారు. 51వ డివిజన్ కార్యదర్శి ఎస్‌కే వలి మాట్లాడుతూ గడపగడపకు వైసీపీ కార్యక్రమంలో వచ్చిన స్థానిక ఎమ్మెల్యే ముస్తాఫా దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లా మని కలెక్టర్‌తో మాట్లాడి బాగు చేస్తామని హామీ ఇచ్చా రని, ఇప్పటికీ ఆచరణకు నోచుకోలేదన్నారు. అలాగే ప్రభుత్వం ఏపీ బిల్డ్ పేరుతో అమ్మకానికి పెట్టిన ఈ స్థలం ను సీపీఐ ఆధ్వర్యంలో కోర్టును ఆశ్రయించామని తద్వారా అమ్మకం నుంచి ఆపగలిగామని తెలిపారు. సీపీఐ నగర కమిటీ సభ్యులు రావుల అంజిబాబు, బి.యశ్వంత్, కాటపాటి వెంకయ్య, చిలుకూరి వెంకటేశ్వర్లు, కోటపాటి మల్లికా ర్జున, కొండలు, దిలీప్, రిచర్డ్స్, శివప్రసాద్, రవి పాల్గొన్నారు.

పంచ సూత్రాలతో ఉన్నత స్థానాలకు: జేసీ

విశాలాంధ్ర-గుంటూరు : విద్యార్థులు పంచ సూత్రాలను(వస్త్ర సౌందర్యం, ముఖవర్చుస్సు, మాటతీరు, విద్య, వినయం) సరైన దిశలో వినియోగించినట్లయితే జీవితంలో అనుకున్న ఉన్నత స్థానాలను సులభంగా అధిరోహించగలరని జిల్లా జాయింట్ కలెక్టర్ అండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ జి.రాజకుమారి అన్నారు. గుంటూరు రూరల్ మండలం పలకలూరులోని విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు జరగనున్న జాతీయస్థాయి టెక్నికల్, కల్చరల్, ఫైన్ ఆర్ట్స్, లిటరరీ, స్పోర్ట్స్ ఫెస్ట్ 'నిరులోత్సవ్-2కె23' ఘనంగా ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఏదైనా పనిని ఎఫిసియన్సీతో పాటు ఎఫెక్టివ్‌నెస్‌గా చేస్తేనే ప్రయోజనం ఉంటుందన్నారు. విద్యార్థులు బుద్ధితో పాటు మనసును కూడా లగ్నం చేస్తేనే జ్ఞానాన్ని సంపాదించుకోగలరన్నారు. నాయకత్వ లక్షణాలు, టీమ్ స్పిరిట్, క్రమశిక్షణ, నాలెడ్జ్, రెస్పాన్సిబిలిటీ, ప్రశ్నించేతత్వాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. మహిళా విద్యార్థులు పాజిటివ్ థాట్స్, పాజిటివ్ ఆటిట్యూడ్‌ను కలిగి ఉండి ఎక్కువ మంది విద్యార్థులతో మాట్లాడటం, కొత్త ప్రదేశాలను సందర్శించడం, ప్రకృతిని ఆస్వాదించడం వంటివి చేయడం వలన మానసికంగా ధృఢంగా ఉంటారని అన్నారు. నరసాపురం జిల్లా సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ మాట్లాడుతూ విద్యార్థులు ఏదైనా లక్ష్యాన్ని సాధించాలని ధృఢ సంకల్పంతో నిశ్చయించుకుని విల్ పవర్‌తో కష్టపడితే సాధించలేనిదంటూ ఉండదని అన్నారు. విజ్ఞాన్ మహోత్సవ్ కార్యక్రమంలో యాంకర్‌గా చేసిన నేను... ఈ రోజు అదే కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరవడం సంతోషంగా ఉందన్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో మంచి ఉద్యో గాలు సాధించి ఉన్నత స్థానాలను అధిరోహిస్తే... మీకంటే నేనే ఎక్కువగా సంతోషపడతానని అన్నారు. ఎకనామిక్ డెవలప్‌మెంట్, సోషల్ డెవలప్‌మెంట్ వంటివి జరగాలంటే మహిళలతోనే సాధ్యమన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాలను టెక్నికల్, కల్చరల్, ఫైన్‌ఆర్ట్స్, లిటరరీ, ఎంబీఏ ఈవెంట్స్, స్పోర్ట్స్.. ఇలా ఆరు విభాగాలుగా విభజించి 39 అంశాల్లో పోటీలు ప్రారంభించారు. నిరులోత్సవ్‌లో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా అలరించాయి. జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఓలలాడించాయి. ఈ కార్యక్రమంలో నిరుల ప్రిన్సిపల్ పాతూరి రాధిక, కన్వీనర్ డాక్టర్ వి.సుజాత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తేనే విభజన హామీల అమలు

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని డీసీసీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు అన్నారు. గుంటూరు రాజీవ్‌గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ బాడీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా లింగంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ రాహుల్ గాంధీ పాదయాత్ర విజయవంతమైందని, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రానుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం బడా వ్యాపా రస్తులకు అనుకూలంగా ఉంటూ, దేశ ప్రజలకు మేలు చేయడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో భిన్నత్వంలో ఏకత్వం ఉంటే, బీజేపీ మతాన్ని రెచ్చగొట్టి పాలన చేస్తుందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కక్ష సాధింపు పాలన తప్ప అభివృద్ధి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి మాట్లాడుతూ మోదీ పాలనలో దేశం అప్పుల పాలైందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో, దేశంలో అభివృద్ధి కానరావడం లేదన్నారు. ప్రజలు వాస్తవాలు గ్రహించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపుని చ్చారు. ఈ సమావేశంలో ఏఐసీసీ సెక్రటరీ ఉషారాణి, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు షేక్ అబ్దుల్ ఉస్మాన్, మద్దిరెడ్డి జగన్‌మోహన్ రెడ్డి, చిలక విజయ్‌కుమార్, సలీం, పొన్నూరు నాగ శశి, మదన్‌మోహన్ రెడ్డి, అంబటి రత్తయ్య, జొన్నలగడ్డ వెంకటరెడ్డి, సుధీర్, కరీం, కట్ట జవహర్ బాబు, పాలపాటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ పూర్ణచంద్రరావు సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా, వైద్య ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్‌గా డాక్టర్ బొల్లినేని పూర్ణచంద్రరావు జిల్లాకు చేసిన సేవలు మరువలేనివని మాజీ వైద్య ఆరోగ్యశాఖా మంత్రి డాక్టర్ శనక్కాయల అరుణ కొనియాడారు. శనివారం స్థానిక జీఎంఏ హాల్లో ఐఎంఏ గుంటూరు శాఖ నిర్వహించిన డాక్టర్ పూర్ణచంద్రరావు సంతాప సభలో ఆమె మాట్లాడారు. ఆయన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా ఉన్న సమయంలో జిల్లాలోని వైద్యాధి కారులందరిని ఏకతాటిపై నడిపించారన్నారు. ఆయన మరణం తీరనిలోటని కుటుంబ సభ్యులు ఆ విషాదం నుండి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. విశ్రాంత వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పరశురామయ్య మాట్లాడుతూ తను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా పని చేసినంతకాలం తనకు సూచనలు, సలహాలు ఇస్తూ ఎంతో ప్రోత్సాహం అందించారని పేర్కొన్నారు. డాక్టర్ బీవీ సుధీర్ మాట్లాడుతూ ఆయన మంచి స్నేహభావం గల వ్యక్తి అని కొనియాడారు. ఐఎంఏ గుంటూరు శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ టి.సేవ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో అర్బన్ హెల్త్ సెంటర్ల ప్రారంభంలోనూ, స్థానికంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఒక జిల్లా వైద్యశాఖ అధికారిగా విశేష కృషి చేశార న్నారు. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు, ఐఎంఏ గుంటూరుశాఖ కార్యదర్శి డాక్టర్ వెలగా మహేష్, ఐఎంఎ సభ్యులు పాల్గొన్నారు.

పాస్టర్లు, ముల్లాలకు జీతాలు అనైతికం

విశాలాంధ్ర-గుంటూరు : పాస్టర్లు, ముల్లా లకు హిందూ దేవాలయాల సొమ్ముతో జీతాలు ఇవ్వడం అనైతికమని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని ఎస్సీ మోర్చా కార్యాలయంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్య క్షులు ధారా అంబేద్కర్ అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గంలో బాధ్యతలు చేపట్టిన వారికి బీజేపీ జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ సమక్షంలో నియామక పత్రాలు అందజేసారు. రామకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వెంటనే వారి అభివృద్ధికి వినియోగించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి దళితులను మోసం చేస్తున్నారని, ఎస్సీ వర్గాల ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా దగా చేస్తుందని విమర్శించారు. వారి కోసం బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులుగా రాయపూడి చిన్నరాజు, బొక్క నరసింహారావు, ఉపాధ్యక్షులుగా కొరబండి వెంకయ్య, డాక్టర్ దొడ్డ జార్జ్, కార్యదర్శులుగా దాసరి సింగయ్య, వేముల రమేష్, బుర్ర ప్రేమ్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్‌గా చుక్కా అశోక్ తదితరులు నూతన కమిటీలో నియమించబడ్డారు. కార్యక్రమంలో రాచమల్లు భాస్కరరావు, కుమార్ గౌడ్, రాయ నాగేశ్వరరావు, స్టాలిన్, వెలగలేటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వారోత్సవాలు

విశాలాంధ్ర-పొన్నూరు : అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవాధికార సంస్థ పొన్నూరు వారి ఆధ్వర్యంలో ఈ నెల 4 నుంచి 11 వరకు జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా పొన్నూరు మున్సిపల్ కార్యాలయంలో శనివారం సచివాలయ, మున్సిపల్ సిబ్బంది, కార్మికులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఏపీపీ కాళిదాస్, సీనియర్ అడ్వకేట్‌లు బాజీ సాహెబ్, మక్బుల్ బేగ్, శ్రీనివాసరావు, ఝాన్సీలు మహిళా చట్టాలైన ఎంసీ, డీవీసీ, 498 ఏ, హక్కుల గురించి వారికి అవగాహన కల్పిం చారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ రాధా రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహిళలు అనేక రకాలుగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని దీనికి ప్రభుత్వం కూడా చేదోడుగా ఉన్నదని పేర్కొన్నారు. మహిళలు పురుషులతో పోటీపడుతూ అన్ని రంగాలలో ప్రతిభను కనబరిస్తున్నారని, ఏ విషయంలోనూ వారు పురుషులతో తీసిపోరని తెలిపారు. సమాజంలో తిరిగే సమయంలో మహిళలు తగు జాగ్రత్తలు కూడా తీసుకోవాల్సిన పరిస్థితి ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎస్‌సీ ప్రతినిధి పి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వేగవంతమైన కె2కె డ్రైవ్ తో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నెక్సాన్ ఈవీ

గుంటూరు : భారతదేశపు అత్యంత విశ్వసనీయ, డ్రివెన్ ఈవీ టాటా నెక్సాన్ ఈవీ ఒక ఈవీ వేగవంతమైన కాశ్మీర్ నుండి కన్యాకుమారి డ్రైవ్‌ను కవర్ చేయడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో విజయవంతంగా ప్రవేశించిందని గర్వంగా ప్రకటించింది. నెక్సాన్ ఈవీ భారతదేశపు నంబర్ వన్ ఎలక్ట్రిక్ వాహనం 4003 కిలోమీటర్ల డ్రైవ్‌ను కేవలం 95 గంటల 46 నిమిషాల్లో పూర్తి చేసింది, బహుళ నగర ప్రయాణాలను అత్యంత సామర్థ్యంతో విజయవంతంగా రుజువు చేసింది. ఇంకా, ఈ నాన్-స్టాప్ డ్రైవ్ భారతీయ రహదారి మార్గాలలో ఉన్న మెరుగైన నిరంతరాయ పబ్లిక్ ఛార్జింగ్ నెట్‌వర్క్ కారణంగా కూడా సాధ్యమైంది. ఇవే రికార్డ్ ద్వారా వేగవంతమైన కె2కె డ్రైవ్‌తో పాటు, నెక్సాన్ ఈవీ 23 అదనపు రికార్డులను సృష్టించింది.

CHANGE OF NAME

I, **NANDIPATI NAGA MALLESWARI** (Old Name) W/o. NANDIPATI SREENIVASA RAO, R/o. D.No.7-35/A, Bastand Daggara, Takkellapadu Village, Pedakakani Mandal, Guntur District - 522509, Andhra Pradesh, have changed my name to **NANDIPATI MALLESWARI**. Hereafter my name is known as **NANDIPATI MALLESWARI**.

శ్మశాన భూమి ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని తాడేపల్లి కృష్ణనగర్ పాత పంచాయతీ కార్యాలయం(ప్రస్తుతం సచివాలయం) ప్రక్కనే ఉన్న భూమిని దశాబ్దాలుగా ప్రజలు శ్మశాన వాటికగా ఉపయోగిస్తున్నారని ఇటీవల కాలంలో ఇది నిండిపోయిందని చాలా కాలంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఒక మృతదేహాన్ని ఖననం చేయాలంటే మరో సమాధిని త్రవ్వి పెట్టాల్సి వస్తుందని ఇది చాలా బాధాకరమైన విషయమని ఈ పరిస్థితుల్లో ఈ స్మశాన వాటిక వెనక ప్రక్కన ఉన్న భూమిని తమకు స్మశాన వాటికగా ఉపయోగించేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ శనివారం సాయంత్రం తాడేపల్లి తహశీల్దార్ నాగిరెడ్డికి డోలాస్ నగర్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ కేకే రవికుమార్ సంఘస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాస్టర్ రవికుమార్ మాట్లాడుతూ కొత్తగా భూమిని వెతకనక్కర్లేదని ప్రస్తుత శ్మశాన ప్రహరీ గోడ వెనకనే స్థలం అన్యాకాంత్రములు కాకుండా పడమర దిశలో ఉన్న భూమిని తమకు కేటాయించాలని కోరారు. కేకే సుజాత, సంఘ పెద్దలు వై.యెహోషువా, పి.నానీ, వై.జాన్ సన్, కెనడి, కన్యకుమార్, సంపత్, లెనిన్ పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీసు

ఆర్.ఓ.సి.నెం.3412/2022/ఇ1 తేది: 03-03-2023

నిట్ నెం.70/ఇ.టి.ఓ/2022-23

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ - సాధారణ నిధులు క్రింద 01 పనికి ఈ దిగువ ఉదహరించిన తేదీలయందు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

మొత్తము పనులు - 01 నెం.లు పని నెం. 01 కు :	అంచనా వ్యయము రూ.78.67 లక్షలు
1. టెండరు షెడ్యూల్స్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభ తేది	: ది.03-03-2023 ఉదయం గం.11.00ని లనుండి
2. టెండర్లు షెడ్యూల్స్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేది	: ది.06-03-2023 ఉదయము గం. 11.00 ని.ల వరకు
3. ప్రైస్ బిడ్ తెరుచు తేది	: ది.06-03-2023 మధ్యాహ్నము గం.2.00 ని.లకు

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ http://www.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు. మొబైల్ నెం.9849907303

కమిషనరు,
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: బ్యాంకు ఖాతాదారులకు ఆన్‌లైన్ సైబర్ నేరాలకు సంబంధించి ఎప్పటికప్పుడు బ్యాంకు సిబ్బంది అవగాహన కల్పించాలని లీడ్ జిల్లా మేనేజర్ (ఎల్డీ.ఎం.) ఎ.రాంబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ మీటింగ్ హాల్లో శనివారం ఆయా బ్యాంకులకు సంబంధించిన సిబ్బందితో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎల్డీ.యం. మాట్లాడుతూ ఖాతా దారులు అత్యాశకు పోయి ఖాతా పిన్ నంబర్లు నేరగాళ్ళకు తెలియ జేసి మోస పోకుండా మన ఖాతాదారులను అప్రమత్తం చేయాల్సిన అవసరం బ్యాంకర్స్ సిబ్బందిపై బాధ్యత ఎంతైనా ఉందన్నారు. మన బ్యాంకుల పరిసర ప్రాంతాలను కూడ ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని ఖాతా దారులుగా నటిస్తూ ఉండే వారిపై కూడ సిబ్బంది దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో నాబార్డు ఎ.జి.యం. కార్తీక్, డైరెక్టర్ జి.బ్రహ్మానందకుమార్, ఎస్.బి.ఐ. నోడల్ ఆఫీసర్ సిహెచ్. ఆనందకుమార్, ఇ.రాధిక యూనియన్ బ్యాంకు సీనియర్ మేనేజర్ జె.యం.ఎల్.బి.సి. కన్వీనర్, ఫీల్డ్ ఆఫీసర్ క్రాంతికుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

యాప్‌లో సమస్యలు తొలగించాలి: ఎస్టీయూ

విశాలాంధ్ర-గుంటూరు : ఫేషియల్ అటెండెన్స్ యాప్‌లోని సాంకేతిక సమస్యలు తొలగించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు కోరారు. స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి(ప్లానింగ్ డిపార్ట్‌మెంట్) జీఎస్ఆర్‌కే విజయ్ కుమార్ శుక్రవారం సాయంత్రం వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, స్వచ్ఛంద సేవా సంఘాలు, ప్రజా సంఘాలతో నిర్వహించిన స్పందన(ముఖాముఖి) కార్యక్రమంలో గేరా మోహనరావు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ విద్యారంగం, ఉపాధ్యాయ సమస్యలపై తమ అభిప్రాయాలు స్పష్టంగా తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానం అమల్లో భాగంగా 3,4,5 తరగతుల విద్యార్థులను ఉన్నత పాఠశాలలో విలీనం చేయడం వలన పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు విద్యకు దూరం అవుతున్నారన్నారు. ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారి ప్రాథమిక విద్యారంగం నిర్వీర్యం అవుతుందని, విలీనం విరమించుకోవాలని సూచించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటలో ఉపాధ్యాయులకు అవరోధంగా ఉన్న బోధనేతర కార్యక్రమాలు అన్నిటిని రద్దు చేయాలని, వివిధ రకాల యాప్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సూచించిన అంశాలను ప్రభుత్వానికి నివేదిస్తామని రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక కార్యదర్శి విజయ్ కుమార్ తెలిపారు.

సాగునీటి కోసం మిర్చి రైతుల ఆందోళన

విశాలాంధ్ర-తాడికొండ : సాగునీటి కోసం మిర్చి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా మండలంలో 1700 ఎకరాలలో రైతులు మిర్చి పంటను సాగు చేస్తున్నారు. ఇప్పటికే ఎకరాకు లక్ష నుంచి లక్షన్నర వరకు పెట్టుబడులు పెట్టారు. పంట ఆశాజనకంగా ఉంది. అయితే సాగునీరు అందకపోవడంతో దిగుబడి తగ్గుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో ప్రధానంగా బండారుపల్లి, గరికపాడు, ఫణిదం, దామరపల్లి, పొన్నెకల్లు, రావెల, పాములపాడు, బేజాతపురం, ముక్కామల, లచ్చన్నగుడిపూడి, మోతడక, నిడుముక్కల, లాం గ్రామాలలో రైతులు అధికంగా మిర్చి పంటను సాగు చేస్తున్నారు. ఇప్పటికే ఒక కోత పూర్తి అయింది. రెండో కోతకు సిద్ధపడే సమయంలో సాగునీరు అందక పంట దిగుబడి గణనీయంగా తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాగునీరు అందించాలని నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్‌ను రైతులు ఆశ్రయించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. అయితే సాగునీరు అందించి తమన ఆదుకోవాలని మిర్చి రైతులు వేడుకుంటున్నారు.

పనితీరు మరింత పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: విద్యార్థుల ఉన్నత భవిష్యత్ కోసం ప్రభుత్వం అందిస్తున్న వివిధ సదుపాయాలను తూచా తప్పకుండా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అమలు చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఆర్.జె.డి. ఆర్.వి.సుబ్బారావు సూచించారు. మండలంలోని నుదురుపాడు జడ్పీ హైస్కూల్, ఆర్.ఎస్. ఎంపిపి పాఠశాల, ఫిరంగిపురం అల్లంవారిపాలెం జడ్పీ హైస్కూల్‌ను ఆర్జేడి పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థుల సామర్థ్యాలను పర్యవేక్షించి విద్యార్థులను స్వయంగా సదుపాయాలు గురించి చదువులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగనన్న గోరు ముద్ద పథకం గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పని తీరును మరింతగా పెంపొందించుకోవాలని లేదంటే చార్జి మెమోలు జారీ చేస్తామని ఈ సందర్భంగా తెలియ జేశారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులతో కలిపి 14మందికి మెమోలు జారీ చేస్తున్నట్లు అధికారులు చెప్తున్నారు. జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ, మండల విద్యాశాఖాధికారి సాల్మన్‌రాజు తదితరులు ఆర్.జె.డి వెంట ఉన్నారు.

ముస్లింలకు గుర్తింపు కల్పించిన జగన్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలో ముస్లింలకు తగిన గుర్తింపు, గౌరవం ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు మాత్రమే దక్కుతుందని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి పేర్కొన్నారు. జగన్ ఆదేశాల మేరకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని పట్టాభిపురం మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూఘర్ కమ్ షాదీఖానా వెనుక వైపు ఉన్న మున్సిపల్ స్థలంలో ప్రభుత్వం స్వయంగా నిర్మించతల పెట్టిన ఇస్లామిక్ కౌన్సిల్ సెంటర్, ఇస్లామిక్ లైబ్రరీ, దారుల్‌ఖజ భవన నిర్మాణ పనులకు ఈ నెల 7వ తేదీన శంకుస్థాపన జరుగనుంది. ఈ నేపథ్యంలో శంకు స్థాపన కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ గుంటూరు వెస్ట్ ఉలేమా వెల్‌ఫేర్ సొసైటీ ప్రతినిధులు శనివారం బృందావన్‌గార్డెన్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో అప్పిరెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. దశాబ్దాల తమ కల సాకారం అయ్యేందుకు మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఎమ్మెల్యే మద్దాళి గిరితో కలిసి ముఖ్య పాత్ర పోషించిన లేళ్ళ అప్పిరెడ్డికి ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలియజేశారు. అప్పిరెడ్డిని కలిసిన వారిలో ముస్లిం మత పెద్దలు హాఫీజ్ అబ్బాస్, హాఫీజ్ ఇర్షాద్, మన్సూర్, హాఫీజ్ ఇర్షాద్, హాఫీజ్ సల్మాన్, హాఫీజ్ ఇసాక్, ప్రభుత్వ క్వాజీ హాఫీజ్ ఉస్మాన్ సిద్ధిఖీ, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ ముఫ్తీ బాసిత్, మౌలానా మెహబూబ్, కార్పొరేటర్ షేక్ రోషన్, మౌలానా అబుల్ కలాం ఆజాద్ షాదీఖానా ఛైర్మన్ షేక్ ఫరియాజ్, షేక్ గౌస్ పీరా తదితరులు ఉన్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 892 / 2021

Between :
UCO BANK,Mid Corporate Branch,Brundavan Gardens, Guntur,Rep. by its Senior Manager. **... APPLICANT**

And

Sanku Uma Devi & Others **...DEFENDANTS**

To:
D-1: Sanku Uma Devi, W/o. Venkata Ramana. (Applicant),R/o.Dr.No.4-4-166, 5/2 Lane, Chandra Mouli Nagar, Guntur-522 007.
D-2: Sanku Venkata Ramana, S/o.Madhusudana Rao. (Co-Applicant),R/o. Dr.No.4-4-166, 5/2 Lane, Chandramouli Nagar, Guntur - 522 007.
D-3: Bapathu Babu Venkata Ramanjaneya Reddy, S/o. Chenna Reddy. (Guarantor),R/o. Dr.No.7-54B, Srinivasa Public Road, Prathipadu, Guntur- 522 019.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **09-03-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 216 / 2021

Between :
UCO BANK,Main Branch,9/1, Arundelpet, Guntur City, Guntur Dist, A.P. -522 002. **...APPLICANT**

And

M/s. Varsha Traders, Rep. by its Proprietor & Others **...DEFENDANTS**

To:
D-1:M/s. Varsha Traders, Rep. by its Proprietor - Chinka Ratna Kumari, S/o. Srinivasa Rao,R/o. D.No.1136, C/o. Adi Lakshmi Cotton Ginning Mills – Unit II, Kamma Seshaiah Grounds, Etukuru Road, Guntur.
D-2: Chinka Ratna Kumari, S/o. Srinivasa Rao,R/o. Dr.No.16-32-26, 3rd Line, Mallaiah Lingam Nagar, Near Yadav High School, Old Guntur, Guntur City.
D-3: Karyampudi Ganga Kishore,S/o.Ganeswara Rao,R/o.Dr.No.16-1-33,Kummara Bazaar,Guntur.
D-4: Chinka Srinivasa Rao,R/o. Dr.No.16-32-26, 3rd Line, Mallaiah Lingam Nagar, Near Yadav High School, Old Guntur, Guntur City.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **15-03-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

మసీదు నిర్మాణానికి మెటీరియల్ అందజేత

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక చెరువుకట్ట సెంటర్లో నూతనంగా నిర్మించనున్న మసీదు నిర్మాణానికి పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షుడు పడాల శివారెడ్డి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో శనివారం రూ.3 లక్షల విలువైన స్టైల్స్, విద్యుత్ సామాన్లు, ఫ్యాన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షుడు పడాల శివారెడ్డి మాట్లాడుతూ దైవ కార్యక్రమాలు నిర్వహణకు తమ వంతుగా సహకరిస్తామని అన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించనున్న మసీదుకు శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి రూ.2 లక్షలు విలువ చేసే ఇనుము మెటీరియల్ ఇచ్చారని అన్నారు. తమ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో మసీదు నిర్మాణానికి రూ.3 లక్షల విలువ చేసే మెటీరియల్ అందజేశామని అన్నారు. అదే విధంగా గ్రామంలో ముస్లిం సోదరులకు చెందిన ఖబర్దస్తాన్‌కు ప్రహరీగోడ నిర్మించటం జరిగిందని అన్నారు. ప్రతి ఏడాది రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పడాల శివారెడ్డి, అబ్దుల్ రహీం, జమీర్, షఫీ, సోహెల్, రహీంలను ముస్లిం సోదరులు, గ్రామస్తులు అభినందించారు.

రేపు తిరునాళ్ల ఏర్పాట్లపై సమీక్ష

విశాలాంధ్ర-దుర్గి : అడిగొప్పల శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 6వ తేదీ ఉదయం 11 గంటలకు అమ్మవారి తిరునాళ్ళ ఏర్పాట్ల గురించి ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన రెండవ సమీక్షా సమావేశం జరుగుతుందని తహశీల్దార్ జి.రమేష్ కుమార్, ఆలయ ఈఓ నరసింహబాబు శనివారం తెలిపారు. ఈ నెల 12న జరిగే శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి తిరునాళ్ళ(జాతర) ఏర్పాట్లు గురించి చర్చించడానికి జరిగే ఈ సమావేశానికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని తహశీల్దార్ ఆదేశించారు.

చెరువుల్లో తాగు నీరు నింపాలి

విశాలాంధ్ర-నూజెండ్ల : వేసవి దృష్టిలో ఉంచుకొని అన్ని గ్రామాలలో తాగు నీటి చెరువులలో నీరు నింపాలని ఎంపీపీ మేడమ్ జయరామిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు వారి శాఖల పురోభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. తాగునీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు. కరెంటు సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు జద్దా సుబ్బులు రామయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ జిలాని భాష, సొసైటీ చైర్మన్లు పొట్లపల్లి పిచ్చిరెడ్డి, పారా వెంకటేశ్వర్లు, యార్డ్ వైస్ చైర్మన్ కొమిరిశెట్టి రామారావు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్ తనిఖీ

విశాలాంధ్ర-దుర్గి : స్పెషలాఫీసర్ ఆఫీసర్స్ డేలో భాగంగా శనివారం మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో చెత్త సేకరణ కేంద్రాన్ని జిల్లా నవోదయ మోడల్ ఆఫీసర్, మండల స్పెషలాఫీసర్ కె.సంజీవరావు పరిశీలించారు. షెడ్ రంగులతో, దాని పరిసరాలు శుభ్రంగా ఉండటంతో సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో చెత్త సేకరించి షెడ్‌కు తరలించి సంపద సృష్టించాలని సూచించారు. వర్మీ కంపోస్ట్ తయారీకి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మండల పంచాయతీల అధికారి జీఎల్ఎన్ గుప్తా, ఏఓ శివప్రసాద్, సెక్రటరీ అంబారావు ఉన్నారు.

ఔదార్యం చాటిన పట్టణ వైద్యులు నరేష్

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పిడుగురాళ్ల పట్టణ వినాయక హాస్పిటల్స్ అధినేత డాక్టర్ వెంకట నరేష్ ఔదార్యం చాటుకున్నారు. రాజుపాలెం మండలం దేవరం పాడు వెంకటేశ్వర స్వామి తిరునాళ్ల సందర్భంగా పిడుగురాళ్ల మండలం జూలకల్లు గ్రామానికి చెందిన కొందరు భక్తులు ట్రాక్టర్‌పై దేవరంపాడు గుడి వద్దకు వచ్చే క్రమంలో దేవాలయ ప్రాంగణ సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి పక్కకు పడిపోవడంతో సమీపంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న వినాయక హాస్పిటల్స్ వైద్యులు వెంకట నరేష్ వెంటనే స్పందించి క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం వారి సిబ్బందితో కలిసి మెరుగైన చికిత్స కోసం వారి ఆసుపత్రి అంబులెన్స్ ద్వారా పిడుగురాళ్లకు తరలించి ఉచిత వైద్య సహాయం అందించారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణాలు జరగలేదని డాక్టర్ పరిష్ తెలిపారు. ప్రమాద ఘటనపై వెంటనే స్పందించి క్షతగాత్రులకు వైద్య సహాయం అందించిన వినాయక హాస్పిటల్స్ వైద్యులుకు, సిబ్బందికి పలువురు అభినందనలు తెలియజేశారు.

వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర-దుర్గి : అడిగొప్పల ఎస్సీ కాలనీలో వృద్ధురాలి మృతి సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన రాయపాటి నాగమ్మ ఉరఫ్ నాగులు(65)కు భర్త చనిపోయారు. సంతానం లేదు. ఒంటరిగా జీవిస్తుంది. ఆమె నాలుగు రోజులుగా కనిపించక పోవడంతో ఊరు వెళ్ళి ఉంటుందని ఆ ప్రాంత వాసులు అనుకున్నారు. శనివారం ఇంటి నుంచి దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం అందించారు. దీంతో కారంపూడి సీఐ జయకుమార్, ఎస్సై సతీష్ ఘటనా స్థలికి చేరుకుని క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌ను రప్పించారు. క్లూస్ టీమ్ పరిశీలించారు. మార్చి-1న ఫించన్ ఇచ్చేందుకు వలంటీరు ఆమె ఇంటికి వెళ్లగా ఆమె బయటికి రాకపోవడంతో ఊరు వెళ్ళి ఉంటుందని వలంటీర్ వెళ్లిపోయింది. డాక్టర్ వచ్చి శవ పంచనామా చేశారు. ఆమె గ్యాస్ ట్రబుల్‌తోనే చనిపోయిందని డాక్టర్ నిర్ధారించారు. ఈ మేరకు సహజ మరణం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

విశాలాంధ్ర-ఈపూరు : వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలంతా ఏకమై గద్దెదించాలని పల్నాడు జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి రావర్ల జగ్గారావు అన్నారు. శనివారం మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ప్రచార కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైఖరి వలన ప్రజలు రైతులు ఎన్ని విధాలుగా నష్టపోయారన్న విషయాన్ని వివరిస్తూ ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారు. ప్రజల తలరాతలు మారుస్తానని ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనపై మూడున్నరేళ్లు వచ్చే సరికి ప్రజల భ్రమలు తొలగిపోయాయన్నారు. అలాగే టీడీపీ నిర్దేశించిన ఫోన్ నెంబర్ 9261292612కి మిస్డ్ కాల్ ఇవ్వమని, రాబోయే 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబటి, యర్రం కలయిక

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి మాజీ శాసనసభ్యుడు యర్రం వెంకటేశ్వరరెడ్డి ఇటీవల విజయవాడలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబును కలవడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. 2019లో యర్రం వెంకటేశ్వరరెడ్డి జనసేన పార్టీ నుంచి పోటీ చేశారు. మూడున్నరేళ్ళ రాజకీయాలకు దూరంగా ఉంటూ కాంట్రాక్ట్ పనులు చేసుకుంటున్నారు. అయితే అనూహ్యంగా మూడు రోజుల క్రితం యర్రం వెంకటేశ్వరరెడ్డి విజయవాడలో మంత్రి అంబటి రాంబాబును కలవడంతో భవిష్యత్తు రాజకీయాలపై చర్చ నడుస్తోంది. యర్రం వెంకటేశ్వరరెడ్డిని అంబటి రాంబాబు రాష్ట్ర స్థాయి ముఖ్య నేత వద్దకు తీసుకువెళ్లి పరిచయం చేసినట్లు తెలిసింది. యర్రం వెంకటేశ్వరరెడ్డి కూడా రాష్ట్ర స్థాయిలో ముఖ్య అధికారులతో పాటు, వైసీపీ ముఖ్య నేతలతో కూడా సంబంధాలు ఉన్నాయి. అంబటి యర్రం కలయికలతో యర్రం వెంకటేశ్వరరెడ్డి వైసీపీలో చేరడానికి రంగం సిద్ధమయినట్లు తెలుస్తోంది. యర్రం వెంకటేశ్వరరెడ్డి కూడా రానున్న ఎన్నికలలో వైసీపీ టికెట్‌ను ఆశిస్తున్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన యర్రం వెంకటేశ్వరరెడ్డికి నియోజకవర్గ ప్రజలతో మంచి సంబంధాలు ఉన్నాయి. మంచి పేరు కూడా ఉంది. 2019 ఎన్నికలలో వైసీపీ సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లలో అంబటి రాంబాబు పేరుతో పాటు యర్రం వెంకటేశ్వరరెడ్డి పేరు కూడా పీకే టీం గుర్తించింది. అప్పట్లో లోటస్ పాండ్‌కు రావాలని పీకే టీం యర్రం వెంకటేశ్వరరెడ్డిని ఆహ్వానించింది. వివిధ కారణాలతో అప్పటిలో ఆయన లోటస్ పాండ్‌కు వెళ్ళలేదు. ఇప్పుడు యర్రం వెంకటేశ్వరరెడ్డి అంబటి రాంబాబును కలవడంతో రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. యర్రం వెంకటేశ్వరరెడ్డి వైసీపీలో చేరి టికెట్ పొందటం ఖాయమని ఆయన అభిమానులు, ముఖ్య అనుచరులు అంటున్నారు. మంత్రి అంబటి రాంబాబు తాను తిరిగి సత్తెనపల్లి నుంచి పోటీ చేస్తానని, తుది శ్వాస ఇక్కడే అని చెప్తున్నారు. మరోక వైపు మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణ రెడ్డి, నరసరావుపేట మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి కూడా సత్తెనపల్లి టికెట్‌ను ఆశిస్తున్నట్లు వారి అభిమానులు నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్నారు. మరోక వైపు వైసీపీ నేత ఒకరు రానున్న ఎన్నికలలో వైసీపీ నుంచి అంబటి రాంబాబు, టీడీపీ నుంచి మాజీ ఎమ్మెల్యే వైవీ అంజేనేయులు పోటీ చేస్తారని ఇప్పటికే సత్తెనపల్లి పట్టణంలో కొందరికి చెప్పారు. అయితే మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ కూడా సత్తెనపల్లి నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఉందని ఆయన సామాజిక వర్గానికి చెందిన నేతలు చెబుతున్నారు. మొత్తానికి నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అనూహ్య పరిణామాలకు కేంద్రబిందువైన సత్తెనపల్లి రానున్నకాలంలో ఎన్ని మార్పులకు నియోజకవర్గం వేదిక కానున్నాదో వేచిచూడాలి.

మారనున్న సత్తెనపల్లి ఎన్నికల ముఖచిత్రం

కార్పొరేట్లకు దోచిపెడుతున్న కేంద్రం

విశాలాంధ్ర-వినుకొండ : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచి సామాన్య కుటుంబాలపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతుందని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం వినుకొండ సెంటర్లో నిరసన చేపట్టారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరల్ని పెంచి సామాన్య కుటుంబాలకి ఆర్థిక భారాన్ని మోపటం సరైనది కాదని కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై పన్నులు విధిస్తూ కార్పొరేట్ శక్తులకు ఆదానీలకు లక్షల కోట్ల రూపాయలు ప్రజల సంపదని దోచిపెడుతున్నారని విమర్శించారు. అదేమిటని ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని, వీటన్నింటిని కప్పిపుచ్చుకోవటానికి మతం పేరుతో రెచ్చగొట్టి దేశంలో మైనార్టీ మతస్తులపై దాడులు కొనసాగిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను మతోన్మాద చర్యలని సామాన్యులపై పన్నులు వేసే విధానానికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు చేయాలని సిపిఐ ఎంఎల్ లేబరేషన్ పార్టీ చేసే పోరాటంలో ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్కే నాయుడు, సిపిఐ ఎంఎల్ లేబరేషన్ పార్టీ పట్టణ కార్యదర్శి ఎం.సీతయ్య, ఎఐసిసిటియు పట్టణ కార్యదర్శి ఎస్కె ఫిరోజ్, సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్, పట్టణ అధ్యక్షులు పల్లపాటి భాస్కర్, కొణిదల శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు , ఎంఐఎం పార్టీ నాయకులు ఎస్కే బాజీ, ఆచారి పాల్గొన్నారు.

బకాయిల చెల్లింపుల్లో జాప్యమెందుకు: ఎస్టీయూ

విశాలాంధ్ర-చీరాల : రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి ఎటువంటి ఢోకా లేదని చెబుతున్న ప్రభుత్వం సంవత్సర కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన జడ్పీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, సరెండర్ లీవ్, డీఏ బకాయిలు ఎందుకు చెల్లించడం లేదని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు బడుగు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రాత్రి చీరాలలోని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో చీరాల పట్టణ, చీరాల మండల ఎస్టీయూ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ అత్యవసర కుటుంబ అవసరాల నిమిత్తం ఉద్యోగ ఉపాధ్యాయులు పొదుపు చేసుకున్న సొమ్ము కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూడాల్సిన దుస్థితి నెలకొందని, ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలన్నీ త్వరగా చెల్లించి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గుడివాడ అమరనాథ్ మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేయాలని, ఉన్నతాధికారుల పాఠశాలల సందర్శన సమయాలలో ఉపాధ్యాయులను భయభ్రాంతులను చేయకుండా సలహాలు, సూచనలు ఇచ్చే ఆరోగ్యకర వాతావరణాన్ని కల్పించాలని అన్నారు. ముప్పైవేల పైచిలుకు పదోన్నతులు అని చెప్పి, చివరకు ఎన్నడూలేని అలవెన్సుతో కూడిన నాలుగు వేల పదోన్నతులు చేపట్టడం సరికాదని అన్నారు. చీరాల పట్టణ శాఖ ఉపాధ్యక్షులుగా జియస్ రాజ్ కుమార్, సీహెచ్ వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా జీవీ సుబ్బారెడ్డి, జె.రాంబాబు, ఆర్థిక కమిటీ సభ్యులుగా డి.చిరంజీవి, సీహెచ్ బాలకృష్ణలను నియమించారు. ఈ కార్యక్రమంలో చీరాల పట్టణ శాఖ ప్రతినిధులు వి.ప్రభాకరరావు, ఎస్.రమణరావు, పి.శివవరప్రసాద్, జి.రమేష్, పి.భాను చంద్ర మూర్తి, జె.ఆదిశేషు, చీరాల మండల ప్రతినిధులు ఎం.ఏసురత్నం, టి.వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నాయకులు శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

జేమ్స్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు : నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో విద్యా విధానంలో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అత్యుత్తమ విద్య బోధనలను అందిస్తూ ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ ఫౌండర్ అండ్ చైర్మన్ వి.ఝాన్సీ లక్ష్మి, వి.సాంబ శివరావు ఆధ్వర్యంలో నడపబడుతున్న రైన్ ట్రీ పార్క్‌లోని జేమ్స్ పబ్లిక్ స్కూల్ 10వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అడ్మినిస్ట్రేషన్ బి.రాజకుమారి, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.నారాయణరావు, ఏఎన్‌యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, అడిషనల్ ఎస్పీ అనీల్ కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచ సూత్రాలతో విద్యార్థులు ఉన్నత స్థానాలకు వెళ్ళతారన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్న రాణి వార్షికోత్సవ నివేదికను వివరించారు. అనంతరం విద్యా సంవత్సరంలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేమ్స్ పబ్లిక్ స్కూల్ మేనేజర్ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్ వైద్యకళాశాలకు మృతదేహం అప్పగింత

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండల కేంద్రమైన రొంపిచర్లకు చెందిన సరికొండ అంజంరాజు(61) శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని సోదరుడు, స్థానిక భగత్ సింగ్ భవన నిర్వహణ కమిటీసభ్యులు సరికొండ శేషంరాజు శనివారం తన సోదరుడు అంజంరాజు మృతదేహమును విజయవాడకు చెందిన నిమ్స్ వైద్యకళాశాలకు అప్పగించారు. అదేవిధంగా తన సోదరుడు నేత్రాలను విజయవాడకు చెందిన ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేసినట్లు శేషంరాజు తెలిపారు. విజయవాడకు చెందిన నిమ్స్ వైద్యకళాశాల గుంటూరు జిల్లా కో-ఆర్డినేటర్ చంద్రపాటి చలపతిరావు ఆధ్వర్యంలో కళాశాల సిబ్బంది గ్రామానికి వచ్చి అంజంరాజు మృతదేహమును కళాశాలకు తీసుకెళ్ళారు. తమ కళాశాలలో వైద్యపరీక్షల నిమిత్తం ఉపయోగపడే విధంగా శరీర అవయవదానమును ప్రోత్సాహిస్తున్నామని కో-ఆర్డినేటర్ చలపతిరావు తెలిపారు. ఈ విధంగా తన సోదరుడు మృతదేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగించిన శేషంరాజును గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ భవన నిర్వహణ కమిటీ సభ్యులు సరికొండ రామకృష్ణంరాజు, బి.ఆంజనేయరెడ్డి, మస్తాన్ వలి, సుబ్బరాజు, మేకా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్‌పై కఠిన చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్ : పల్నాడు జిల్లాలో జరుగుతున్న అక్రమ మైనింగ్ కార్యకలాపాలను తక్షణం అడ్డుకొని అందుకు కారణం అవుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో భూగర్భ గనులు, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రధానంగా ఇటీవల పలు పత్రికల్లో వచ్చిన అక్రమ మట్టి తవ్వకాలు, మైనింగ్ కార్యకలాపాల కథనాల ఆధారంగా చేసిన తనిఖీలు, తీసుకొన్న చర్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పల్నాడు జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 750 అక్రమ మైనింగ్ కేసుల్లో రూ.8 కోట్ల అపరాధ రుసుము వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు. పల్నాడు జిల్లాలో మైనింగ్ ప్రాంతాలు, కొండలు, అటవీ ప్రాంతాలు ఎక్కువ ఉన్నాయని అటువంటి ప్రాంతాల్లో అక్రమ మైనింగ్ నిర్వహణకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని, వాటి పరిరక్షణ ప్రభుత్వ ఆదాయ వనరులను కాపడుకునేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాల విభజన తరువాత మైనింగ్ శాఖలో తక్కువ మంది ఉద్యోగులు ఉండటం, తగినంత సిబ్బంది లేకపోవడం వలన జిల్లాలో అక్రమ మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్నాయని, వీటిపై తక్షణం అధికారులు స్పందించి పనిచేయాలని ఆదేశించారు. ప్రధానంగా జిల్లలో ఉన్న చెక్‌పోస్టులకు తోడు మరికొన్ని చెక్‌పోస్టులు పెంచాలన్నారు. నరసరావుపేట పరిధిలో కోటప్పకొండ వద్ద నుంచి అక్రమంగా విజయ లక్ష్మి టౌన్ షిప్‌కు తరలిపోతున్న మట్టిని తక్షణం ఆపించాలని ఆదేశించారు. ఇప్పటికి ఆ కంపెనీ ప్రభుత్వానికి రూ.3 కోట్ల సీనరేజ్‌ను బకాయిలు ఉన్నారని, బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేసీపీ వ్యవస్థాపకులు వెలగపూడి రామకృష్ణ జయంతి

విశాలాంధ్ర-మాచర్ల : కేసీపీ సంస్థల వ్యవస్థాపకులు వెలగపూడి రామకృష్ణ 127వ జయంతిని ప్లాంట్ జనరల్ మేనేజర్ బీవీపీఎస్ చౌదరి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ముందుగా కేసీపీ సిమెంట్ ఫ్యాక్టరీలో రామకృష్ణ విగ్రహానికి పుష్పాంజలి, అనంతరం కిడ్స్ పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన గావించారు. ప్లాంట్ జీఎం చౌదరి మాట్లాడుతూ వెలగపూడి రామకృష్ణ గొప్ప విద్యావేత్త అని, ఆయన విద్యార్థి దశనుంచే సేవాభావం గుణాన్ని కలిగి ఉండేవారన్నారు. విదేశీ విద్యను ముగించుకొని ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి తన కంటూ ప్రత్యేకతను సాధించుకున్నారన్నారు. దేశవ్యాప్తంగా రామకృష్ణ పేరుతో ఎన్నో కళాశాలలకు లక్షల రూపాయల విరాళాలను అందజేయడంతోపాటు అనేక కంపెనీలకు ఆయన చైర్మన్‌గా పనిచేశారన్నారు. ఆయన వ్యవస్థాపకుడిగా నిర్మించిన కేసీపీ సంస్థ దేశవ్యాప్తంగా గుర్తింపును సంతరించుకుందని, అదేవిధంగా ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణానికి నాణ్యత కలిగిన తమ ప్రోడక్ట్ ద్వారా ప్రభుత్వానికి సహకరించడమే కాక, లక్షలాది మంది కార్మికులకు జీవనోపాధి కల్పించారన్నారు. ఈ సందర్భంగా కిడ్స్ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కళా నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్లాంట్ మేనేజర్ వెంకటరమణ, వెల్ఫేర్ ఆఫీసర్ బి.వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, రామిరెడ్డి, రామకోటయ్య, యూనియన్ నాయకులు నారాయణ, శివయ్య, శ్రీను, బండ్ల మహేష్, ఎస్.లక్ష్మయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎస్టీయూ జిల్లా సమావేశం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు డి.పెదబాబు అధ్యక్షతన పల్నాడు జిల్లా మధ్యంతర వార్షిక కౌన్సిల్ సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు నర్సరావుపేట పట్టణంలోని మున్సిపల్ బాయ్స్ హైస్కూల్‌లో జరుగుతుందని రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు తెలిపారు. శనివారం పట్టణంలోని ఎస్టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు యల్.సాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న హాజరవుతారని, పల్నాడు జిల్లాలోని అన్ని మండల అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మేకల కోటేశ్వరరావు, కార్యదర్శి షేక్ జామీర్ బాషా, పి.సాగర్ బాబు, వెంకటస్వామి, ఏడుకొండలు, అంకమ్మరావు, రాజేష్ పాల్గొన్నారు.

గురువులకు మంచి పేరు తేవాలి

విశాలాంధ్ర-చీరాల : విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఉద్యోగం చేస్తూ ఇతరులకు సహాయం చేసే స్థాయికి వచ్చి తల్లిదండ్రులకు, గురువులకు మంచిపేరు తీసుకురావాలని డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. శనివారం తాడివలస దేవరాజు జన్మదినం సందర్భంగా సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పుష్పరాజు, సునీత అధ్యక్షతన కేక్ కట్ చేసి, విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ తరుపున అందించారు. ఈ కార్యక్రమంలో తాడివలస దేవరాజు మాట్లాడుతూ ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి చేరాలంటే విద్యే మార్గమని, అనుకున్న లక్ష్యంపై ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు చేరాలని అన్నారు. తదనంతరం చీరాల ఒకటవ వార్డులోని 300 కాలనీ రామాలయంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కళాశాల అధ్యాపక సిబ్బంది క్రాంతి, మంజుల, సుమ, చిన పాప, పార్వతి, షిలా, ఖాద్రి, షిపోరా, బోధనేతర సిబ్బంది లక్ష్మయ్య, వై.వినీల, జి.నీలిమ, డిజార్జ్ విన్సెంట్, జె.జ్యోతి, తాడివలస జ్ఞానేష్, రత్న, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రాసెసింగ్ ఫీజు లేకుండా ఎస్‌బీఐలో గృహ రుణాలు

విశాలాంధ్ర-నరసరావుపేట : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏడీబీ నరసరావుపేట, ప్రకాష్ నగర్ బ్యాంకు ప్రారంభించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం బ్యాంకు ప్రాంగణంలో ఎలాంటి ప్రాసెసింగ్ ఫీజు లేకుండా గృహ రుణాలను అందజేసేందుకు ప్రత్యేక రుణ మేళా నిర్వహిస్తున్నామని బ్యాంకు మేనేజర్ సిహెచ్ శ్రీకాంత్ అన్నారు. విశాలాంధ్ర ప్రతినిధితో బీఎం శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ రుణ మేళాలో తక్కువ వడ్డీతో(8.8 శాతం) గృహ రుణాలను మంజూరు చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2022-23 సంవత్సరాలకు గాను ప్రభుత్వం నిర్దేశించిన అన్ని రకాల రుణాలను పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందజేశామన్నారు. ఈ నెలలో చిరు వ్యాపారులకు రూ.40 లక్షల మేర ముద్ర రుణాలను అందజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఏజెఎఫ్ పథకం కింద లబ్ధిదారులకు వడ్డీపై రాయితీని అందజేస్తున్నామన్నారు. తమ బ్యాంకు పరిధిలో 38 వేల మంది ఖాతాదారులు ఉన్నారని, వారికి ఇప్పటివరకు రూ.141 కోట్ల మేర రుణాలు అందజేశామని, రూ.95 కోట్ల మేర డిపాజిట్లు సేకరించామని మేనేజర్ తెలిపారు. రూ.100 కోట్ల మేర రైతులకు వ్యవసాయ రుణాలు, 650 డ్వాక్రా గ్రూపులకు రూ.32 కోట్ల మేర రుణాలు అందజేశామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.28 కోట్ల మేర రుణాలు అందజేయాలని పెట్టుకున్నామని, ఇప్పటికే రూ.31 కోట్ల రుణాలను అందజేశామని తెలిపారు. బ్యాంకులో అమృత్ కలర్స్ పథకం కింద డిపాజిట్ చేసిన ఖాతాదారులకు ఏడు శాతం వడ్డీ చెల్లిస్తున్నామన్నారు. బ్యాంకు శాఖను ప్రారంభించి 50 ఏళ్లు అవుతున్న సందర్భంగా సుమారు రూ.25 లక్షల వ్యయంతో బ్యాంకును ఆధునికరించామని, అన్నిరకాల సేవలను సత్వరం అందిస్తున్నామని, బ్యాంక్ శాఖను ఆదరించిన ఖాతాదారులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

బీజేపీది రాజ్యాంగ వ్యతిరేకపాలన

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సీపీఐ కార్యాలయంలో నేటి రాజకీయ పరిస్థితులపై స్థానిక ప్రముఖులతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. న్యాయవాది బి.శ్రీనివాస బాబు అధ్యక్షత వహించారు. నేడు రాజ్యాంగ వ్యతిరేక పాలన కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకంగా పరిపాలన చేస్తున్నాయని తన అధ్యక్ష ఉపన్యాసంలో అన్నారు. పాలకులను ప్రశ్నించి ప్రజల హక్కులు కాపాడుకోవాలన్నారు. ప్రధాన ఉపన్యాసకులు సీనియర్ న్యాయవాది పాములయ్య మాట్లాడుతూ ప్రశ్నించే వ్యక్తులను, శక్తులను ప్రభుత్వాలు అణచివేస్తున్నాయని, మేధావుల గొంతు నొక్కుతూ బీజేపీ పాలన చేస్తున్నదని అన్నారు. దేశంలో ప్రజా రాజకీయాలు బలహీన పడ్డాయని వాటిని ప్రజల్లోకి తీసుకొనివెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు, జైభీమ్ భారత్ పార్టీ నాయకులు విజయకుమార్, బహుజన పార్టీ నాయకులు బి.సంగీత రావు, జన విజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షులు ఎం.ఏడుకొండలు, సీపీఐ నియోజకవర్గ నాయకులు యిర్మియా, ఎన్‌వేణు, సీఐటీయూ నాయకులు పురుషోత్తం, దళిత మహాసభ నాయకులు ఆంథోనీ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్ రాజ్, విశ్రాంత ఉద్యోగులు హనుమంతరావు, సీనియర్ న్యాయవాది బత్తుల ఆదినారాయణ, జి.రాజు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ నిర్వహణపై సమీక్ష

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక సుబ్బారెడ్డి కాలనీలో గల డంపింగ్ యార్డ్‌లో శనివారం యార్డ్ నిర్వహణపై సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో గ్రీన్ అంబాసిడర్లకు యార్డు నిర్వహణపై అవగాహన కలిగించారు. ఎండీఓ కె.మ్యాథ్యూబాబు మాట్లాడుతూ గ్రామాలలో ఇళ్ళ వద్ద సేకరించిన చెత్తాచెదారం, వ్యర్థ పదార్థాలను అంబాసిడర్లు డంపింగ్ యార్డులకు తరలించాలని అన్నారు. ఇక్కడకు చేర్చిన చెత్తను తడి, పొడి చెత్తగా విభజించి ఎరువులుగా తయారు చేసి రైతులకు విక్రయించాలని, తద్వారా గ్రామ పంచాయతీలకు ఆదాయం వస్తుందని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ జి.అంకారావు, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్య దర్శి నాగేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

పరాశక్తిలో జాతీయ భద్రతా వారోత్సవాలు

విశాలాంధ్ర-రెంటచింతల : మండల పరిధిలోని జెట్టిపాలెం గ్రామం వద్ద గల పరాశక్తి సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఆవరణలో 52వ జాతీయ భద్రతా వారోత్సవాల్ని ఫ్యాక్టరీ హెడ్ చీఫ్ జనరల్ మేనేజర్(వర్క్స్) ఎంఎస్ఎన్ రాజు శని వారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ భద్రతా వారోత్సవాలను ఈ నెల 4నుంచి 10వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫ్యాక్టరీ ఆవరణలో కార్మికులతో కలసి జెండా ఆవిష్కరించి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. భవిష్యత్‌లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని భద్రతా నియమాలు పాటించాలన్నారు. ప్రతిఒక్కరూ 'మన లక్ష్యం-శూన్య హాని' అనే నినాదంతో ముందుకు వెళ్లాలన్నారు. కర్మాగారంలో పనిచేయు సమయంలో సూపర్‌వైజర్ సలహాలు, సూచనలు పాటిస్తూ భద్రతా పరికరాలు ధరించి విధులు నిర్వర్తించాలన్నారు.

మదరసాలో నూతన వస్త్రాల పంపిణీ

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఆధ్యాత్మిక పాఠశాలలో విద్యానభ్యసించే విద్యార్థులు ప్రత్యేకత కలిగి ఉంటారని జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా అన్నారు. శనివారం చిలకలూరిపేట పట్టణములోని గుండయ్యతోటలో ఉన్న మహ్మదీయ మదర్సాలోని విద్యార్థులకు బట్టలు పంపిణీ కార్యక్రమంలో జాన్ సైదా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం 85 మంది విద్యార్థులకు జాన్ సైదా బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండల మాజీ ఎంపీపీ కంజుల వీరారెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, గొంటు శ్రీనివాసరెడ్డి, సంకురాత్రిపాడు చిట్టిబాబు, మానుకొండ శేషిరెడ్డి, నకరికంటి శ్రీకాంత్, జిలాని, లాలూ, కరీమ్, రమేష్, అనిల్ పాల్గొన్నారు.

పేడ దిబ్బలు తొలగించండి

విశాలాంధ్ర-అమరావతి : ధరణికోట పంచాయతీ పరిధిలో ఉన్న నూనె గుండం చెరువు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యల్లో భాగంగా నర్సరావుపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అమరావతి మండల ప్రజా పరిషత్ అధికారిని మాధురి గ్రామ పంచాయతీ అధికారులు, మండల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో నూనె గుండం చెరువు చుట్టూ ఉన్న పేడ దిబ్బలు తొలగించాల్సిందిగా యజమానులకు మండల పరిషత్ ఆధ్వర్యంలో నోటీసులు శనివారం జారీ చేశారు. ఈ సందర్భంగా మాధురి మాట్లాడుతూ నోటీసు అందిన 48 గంటల్లోపు ఖాళీ చేయని యెడల ఆ దిబ్బలు పంచాయతీ ఆధ్వర్యంలో శుభ్రం చేయించి దానికయ్యే ఖర్చు దిబ్బలు పోసిన యజమానుల నుంచి వసూలు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధిలో భాగంగా తీర్చిదిద్ది టూరిజం వారికి అందించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యక్రమానికి రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు.

శంకర కంటి ఆసుపత్రి వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు : ప్రజలకు అధునాతన కంటి వైద్యం ఉచితంగా అందిస్తున్న శ్రీ కంచి కామకోటి పీఠం వారి గుంటూరులోని శంకర కంటి ఆసుపత్రిలో 19వ వారికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు జనచైతన్య హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ తరుపున మాదల రత్నగిరిబాబు హాజరై శంకర కంటి ఆసుపత్రి వైద్యబృందాన్ని, పారా మెడికల్ సిబ్బందిని, పరిపాలనా సిబ్బందిని ఆయన అభినందించారు. తమ తల్లి మాదల శకుంతల, తమ్ముడు మాదల సుధాకర్ శంకర కంటి ఆసుపత్రికి ఆర్థిక సహకారాన్ని అందించామని, భవిష్యత్తులో తమ సహకారం ఆసుపత్రికి ఉంటుందని తెలిపారు. ఆసుపత్రి నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజలకు అధునాతన వైద్యపరిజ్ఞానంతో ఉచితంగా కంటి వైద్యం అందిస్తున్నామని, భవిష్యత్తులో మరింత సర్వీసు చేయగలమని అన్నారు. ఆసుపత్రికి జనచైతన్య వారు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

రేపు 39వ తిరునాళ్ళ

విశాలాంధ్ర-యడ్లపాడు : మండలంలోని చెంఘీస్‌ఖాన్‌పేట గ్రామ సమీపంలో పూల లొద్ది ఎదురు కొలువై వున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం 39వ తిరుణాల 6వ తేదీన జరుగనున్నట్లు అభివృద్ధి కమిటీ తెలిపారు. ఈ సందర్భంగా భారీ అన్నదానం ఉంటుందని పేర్కొన్నారు.

అద్దెలకు టిడ్కో గృహాలు?

విశాలాంధ్ర-మంగళగిరి : నగరంలోని జగనన్న నగర్ టిడ్కో గృహ సముదాయంలో పలువురు లబ్ధిదారులు గృహాలను అద్దెలకు ఇస్తున్నట్లు తెలుస్తోంది. సింగిల్ బెడ్ రూమ్ హౌస్ రూ.4,500, డబుల్ బెడ్ రూమ్ రూ.6000 ధరగా నిర్ణయించినట్లు సమాచారం. గృహాలను అద్దెలకు ఇస్తే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తొలుత ప్రకటించారు. అయినప్పటికీ లెక్కచేయటం లేదు. ఇక గృహ సముదాయాల వద్ద ఎవరికి నచ్చిన విధంగా వారు రోడ్డు వెంబడి స్థలాలను కబ్జా చేసి తాత్కాలిక వ్యాపార దుకాణాలను ఏర్పాటు చేస్తున్నారు. అధికారులు స్పందించి అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ ప్రతిఘట్టించాలని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాడికొండ వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనలో రూ. 410లు ఉన్న గ్యాస్ బిజెపి ప్రభుత్వ పాలనలో రూ. 1150లకు పెరిగిపోయిందన్నారు. కాగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాజస్థాన్‌లో వంట గ్యాస్ రూ.500లకే ఇస్తున్నారని ఆయన చెప్పారు. 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని దేశమంతా వంట గ్యాస్ రూ. 500లకే ఇస్తామని రాహుల్ గాంధీ హామీనిచ్చారని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు నిజాంపట్నం ఏడుకొండలు, గ్రామ పార్టీ అధ్యక్షులు గౌస్ బేగ్, కొల్లూరు, వేమూరు మండలాల అధ్యక్షులు నగేష్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

నోటీసులు ప్రభుత్వ వేధింపులకు నిదర్శనం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా నిలిచిన ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం ప్రభుత్వ వేధింపులకు నిదర్శనమని ఏపీసీపీఎస్ ఈఏ రాష్ట్ర కోశాధికారి గుర్రం మురళీమోహన్ ఆరోపించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేస్తున్న ఒంటేరు శ్రీనివాసులరెడ్డి నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్నందుకు ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు రామాంజనేయులుకు షోకాజ్ నోటీసు ఇవ్వడాన్ని ఆ సంఘం తీవ్రంగా ఖండించిందన్నారు. ప్రభుత్వం విపరీత నియంత పోకడలకు పోతోందని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ఉపాధ్యాయులు కాకపోతే ఇంకెవరు వెళ్తారని మురళీమోహన్ ప్రశ్నించారు.

వాహనంపై దర్శనమిచ్చిన మల్లేశ్వరుడు

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మండల కేంద్రమైన భట్టిప్రోలులోని శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి బ్రహోత్సవాలలో భాగంగా మూడవ రోజు శనివారం బిందె తీర్థం, అభిషేకం, నిత్యహోమం అనంతరం రాత్రి శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామివార్లు పొన్నమాను వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అద్దేపల్లికి చెందిన తిరువీధుల బాలాజీ, శ్రీధర్‌ల ఆధ్వర్యంలో చేయించిన పొన్నమానును విద్యుత్ దీపాలతో అలంకరించి స్వామివారిని ఆశీనులను గావించి గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామోత్సవంలో దారి పొడవునా భక్తులు టెంకాయలు, పండ్లు, పూలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఆదివారం తెల్లవారు జాము వరకు సాగిన పొన్నమాను గ్రామోత్సవంలో పద్మశాలీయ సంఘీయులు, యువకులు, పాల్గొన్నారు. ఉత్సవాలలో నాల్గవ రోజు ఆదివారం రాత్రి జగ జ్యోతి, ఎదురుకోల అనంతరం శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వార్ల దివ్య కళ్యాణ మహోత్సవం. ఐదవ రోజు సోమవారం సాయంత్రం స్వామివార్ల దివ్య రథోత్సవం జరుగుతుందని దేవాదాయ శాఖ కార్య నిర్వహణాధికారి దీవి వెంకట అప్పలాచార్యులు తెలిపారు. దేవస్థానం ట్రస్టీలు, అద్దేపల్లి, భట్టిప్రోలు పద్మశాలీయులు ఉత్సవాలను పర్యవేక్షణ గావిస్తున్నారు.

టైప్ పరీక్షలతో ప్రభుత్వ కొలువులు

విశాలాంధ్ర-రేపల్లె : టైప్ రైటింగ్ పరీక్షలతో ప్రభుత్వ కొలువులు సాధించవచ్చని ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 36 కేంద్రాలలో టైప్ రైటింగ్ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని పరీక్షా కేంద్రంలో టైపు రైటింగ్ ఇంగ్లీష్ జూనియర్ గ్రేడ్‌కి ఆరుగురు, ఇంగ్లీషు లోయర్ గ్రేడ్‌కి 19 మంది, తెలుగు లోయర్ గ్రేడ్‌కి ఒక్కరు, ఇంగ్లీష్ హయ్యర్ గ్రేడ్‌కి ఐదుగురు, టైపు రైటింగ్ తెలుగు హైయర్‌కి ఒకరు మొత్తం 32 మంది పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. టైప్ లోయర్, హయ్యర్, హై స్పీడ్, షార్ట్ హాండ్ నేర్చుకోవడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉద్యోగాలు పొందవచ్చని తెలిపారు.

రైల్వే స్టేషన్‌లో సౌకర్యాలు ఏర్పాటు

విశాలాంధ్ర-రేపల్లె : ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు రైల్వేశాఖ నిధులు మంజూరు చేసినట్లు డీఆర్ఎం పేర్కొన్నారు. శనివారం రేపల్లె రైల్వేస్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ ఆవరణంలో మహిళా ప్రయాణికు ఏసీ, విశ్రాంతి గదులు నిర్మించేందుకు ప్రతిపాదించినట్లు తెలిపారు. ఆధునిక హంగులతో సౌకర్యాలు కల్పించటంతో పాటు ప్లాట్ ఫామ్‌లలో షెడ్ల అభివృద్ధి, తాగునీటి సదుపాయాలు, బస్ స్టాండ్ వైపు ప్రయాణీకులు వెళ్లేందుకు రహదారి నిర్మాణం పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్టేషన్ సూపరింటెండెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటల పరిశీలన



విశాలాంధ్ర-జె. పంగులూరు : పంగులూరు మండలంలోని కొండమూరు, ముప్పవరం గ్రామాల్లోని మొక్కజొన్న పైరును శాస్త్రవేత్తలు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఒంగోలు డాట్ శాస్త్రవేత్త డాక్టర్ జి.రమేష్ రైతులతో మాట్లాడుతూ 30 రోజుల మొక్కజొన్న పైరుకు 45 కిలోల యూరియా, 20 కిలోల పొటాష్ మొక్క మొదలులో వేయటం వలన, మొక్క ఎదుగుదలకు బాగా ఉపయోగపడుతుందని తెలిపారు. కాండం తొలుచు పురుగుకి ఒక ఎకరానికి నాలుగు కిలోలు 3జి గుళికలు వేయటం వలన పురుగు నివారించవచ్చని, కత్తెర పొరుగుకి ఒక ఎకరానికి 100 గ్రాముల ప్రోక్లెం పిచికారి చేయటం వలన పురుగు నివారణ చేయవచ్చని, కలుపు సమస్య అధికంగా ఉంటే ఒక ఎకరానికి టిన్జర్ 34 మిల్లీలీటర్లు వేయటం వలన కలుపు సమస్యను నివారించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డీడీఏ ఎం.విజయ నిర్మల, మార్టూరు ఏడిఏ ఎం.శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎ.దిల్ జా, జాగర్లమూడి దినేష్ రైతులు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన తోకల రాజవర్ధన్

విశాలాంధ్ర-తుళ్లూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శనివారం 34వ రోజు పుంగనూరు నియోజకవర్గం కొక్కువారిపల్లెలో ప్రారంభమవ్వగా నారా లోకేష్‌ను తాడికొండ నియోజకవర్గ టీడీపీ నేత తోకల రాజవర్ధన్ కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న తోకల రాజవర్ధన్‌ను నారా లోకేష్ శాలువాతో సత్కరించారు. పార్టీ అభివృద్ధికి ఇదేవిధంగా కృషి చేయాలని అభినందించారు. అనంతరం లోకేష్‌తో కలిసి పాదయాత్రలో అడుగులు వేశారు. ఈ కార్యక్రమంలో తోకల రాజవర్ధన్ వెంట టీడీపీ సీనియర్ నేత రాయపాటి శ్రీనివాసరావు ఉన్నారు.

భక్తులకు కొంగుబంగారం.. సింగరకొండ

నేటి నుంచి 68వ వార్షిక తిరునాళ్ళ
మూడు రోజుల పాటు ఉత్సవాలు
ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనరశింహస్వామి మూలవిరాట్‌లు

విశాలాంధ్ర-అద్దంకి : సింగరకొండ శ్రీలక్ష్మీనరశింహస్వామి, శ్రీప్రసన్నాంజనేయస్వామి వార్ల 68వ వార్షిక తిరునాళ్ళ ఉత్సవాలు ఆదివారం నుంచి మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. దక్షిణ ముఖంగా వెలసిన ప్రసన్నాంజనేయస్వామి, కొండపై కొలువైన శ్రీలక్ష్మీనరశింహస్వామి ఈప్రాంత ప్రజానీకానికి అండగా నిలుస్తారని ప్రతీతి. పిలిచిన పలికే దైవంగా ప్రసన్నాంజనేయస్వామిని కొలుస్తారు. క్షేత్రాధిపతిగా లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్నారు. ఏటా పాల్గుణ శుద్ధ పౌర్ణమి రోజు సింగరకొండ తిరునాళ్ళను వైభవంగా నిర్వహిస్తారు. తిరునాళ్ళ ఉత్సావాలకు కృష్ణా, గుంటూరు, నెల్లూరు, ఉమ్మడి ప్రకాశం జిల్లాల నుంచి అధికసంఖ్యలో భక్తులు తరలివస్తారు. 7న నిర్వహించే ప్రధాన వార్షిక తిరునాళ్ళకు 2లక్షల మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్టుగా అధికారులు, పాలకవర్గ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ధ్వజస్తంభ దాత మేదరమెట్ల శంకరారెడ్డి కుటుంబ సభ్యులు ఆదివారం ఉత్సవాలను ప్రారంభిస్తారు. రెండవ రోజు సోమవారం ఆలయ పరివార దేవతలకు

సింగరకొండ ముఖ ద్వారం వద్ద 99అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహం

సుప్రభాత సేవ, లంకె బిందె తీర్థం, స్వామివారికి విశేష అభిషేక పూజలు నిర్వహిస్తారు. మూడవ రోజు మంగళవారం ఉదయం 5గంటల నుంచి శనివారం మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్వామివారి దివ్యదర్శనం ఉంటుంది. తిరునాళ్ళ సందర్భంగా ఈఏడాది పలు గ్రామాల నుంచి 11విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేస్తున్నారు.

ఏర్పాట్లు పూర్తి : సింగరకొండ 7వ వార్షిక తిరునాళ్ళ విజయవంతానికి అన్ని రకాల ఏర్పాట్లను దేవాదాయ శాఖ అధికారులు సిద్ధం చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరిచారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా ఉండేందుకు 600మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి: జేసీ

విశాలాంధ్ర - భట్టిప్రోలు : జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించి పేదల సొంత ఇంటి కలను నెరవేర్చే దిశగా గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని లేకుంటే మెమోలు జారీ చేస్తానంటూ బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు అధికారులను హెచ్చరించారు. శనివారం మండల కేంద్రమైన భట్టిప్రోలు -1 లేఅవుట్‌లో జరుగుతున్న గృహ నిర్మాణ పనులను అధికారులతో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో నిర్మిస్తున్న గృహాలు నాణ్యతగా ఉండేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. కాలనీకి ప్రధాన అవసరాలైన విద్యుత్, తాగునీరు, డ్రైయిన్లు, రోడ్లు తదితర మౌలిక వసతులను ఏర్పాటు చేయించాలని ఆయన తెలిపారు. సంవత్సరం న్నర గడిచిపోతున్నప్పటికి లేఅవుట్‌లో మౌలిక వసతులు కల్పించలేదని ఇంటి నిర్మాణానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గుత్తేదారులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని లబ్ధిదారులు జేసీ దృష్టికి తెచ్చారు. మౌలిక వసతులు కల్పించడంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టేలా సహాయ సహకారాలు అందించాలని హెచ్చరించారు. యుద్ధప్రాతిపదికన విద్యుత్, త్రాగునీరు వసతిని కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి, ఎంపిపి డి. లలితకుమారి, జడ్‌పిటిసి టి. ఉదయ భాస్కరి, తహశీల్దార్ ఎంఎల్. శ్రావణ్‌కుమార్, ఎంపిడిఓ జి. చంద్రశేఖర్, గృహ నిర్మాణ శాఖ డిఈ రవికుమార్, ఎఈ రావూరి సౌమ్య, సర్వేయర్ బొర్రా శ్రీనివాసరావు, ఈఓపిఆర్‌డి సిహెచ్. శేఖర్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థినుల రక్షణ కోసం ఉమెన్ ప్రొటెక్షన్ సెల్

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందని, టీజింగ్‌కు గురైనప్పుడు కృంగిపోకుండా ఉమెన్ ప్రొటెక్షన్ సెల్‌ను ఆశ్రయించి తక్షణ రక్షణ పొందాలని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ ఏ.ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం వ్యవసాయ కళాశాలలో జరిగిన ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ కార్యక్రమంలో విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినుల రక్షణకు ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిందని, ఈ కేంద్రం లక్ష్యాలను తెలుసుకుని తద్వారా ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ చైర్‌పర్సన్ డాక్టర్ సీహెచ్ చిరంజీవి మాట్లాడుతూ విద్యార్థినులు టీజింగ్‌కు గురైనప్పుడు సందేహించకుండా వెంటనే ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ కమిటీకి ఫిర్యాదు చేయాలని, అయితే ఫిర్యాదులో తగిన ఆధారాలు తప్పనిసరిగా జోడించాలని అన్నారు. తాము నివసించే పరిసరాలలో ఆనందంగా ఉండేందుకు ప్రయత్నించాల న్నారు. వ్యవసాయ కళాశాల ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ చైర్మన్ డాక్టర్ వి.ప్రసన్న కుమారి టీజింగుకు గురైనప్పుడు కేంద్రానికి ఫిర్యాదు చేసే పద్ధతిని, ఆ ఫిర్యాదును సమర్పించే విధానాన్ని వివరించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.శ్రీనివాసరావు విద్యార్థినులు ఒకరిపట్ల ఒకరు సహృదయ సంబంధాలను పెంపొంది ంచుకోవడం ద్వారా తమ గౌరవాన్ని పరిరక్షించు కోవాలన్నారు. క్రమశిక్షణతో, చక్కని నడవడికతో ఆదర్శనీయులు కావాలని ఆకాంక్షించారు. ప్రాథమిక దశలోనే కేంద్రానికి ఫిర్యాదు చేస్తే సమస్యను త్వరగా పరిష్కరించడం సాధ్యపడుతుందని డాక్టర్ టి.మధుమతి తెలుపగా, ఈ కార్యక్రమంలో కంట్రోలర్ అఫ్ ఎగ్జామ్స్ డాక్టర్ పి.సుధాకర్, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ సభ్యులు కె.హేమ, సీహెచ్ మహాలక్ష్మి సుజాత తదితరులు పాల్గొన్నారు.

బ్లైండ్ స్కూల్‌కు మౌలిక వసతులు కల్పించాలి

– సీపీఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్

విశాలాంధ్ర-నరసరావుపేట : పట్టణంలోని బ్లైండ్ స్కూల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్ అన్నారు. శనివారం సీపీఐ నాయకులు బ్లైండ్ స్కూల్లో వసతులను పరిశీలించి, విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. వైదన వెంకట్ మాట్లాడుతూ బ్లైండ్ స్కూల్‌లో విద్యార్థులు చదువుకోవాలంటే భయభ్రాంతికి గురవుతున్నారని, పాడుబడిన రూములు, డోర్‌లు లేని బాత్రూంలు కనీసం నిద్రించాలన్న రూములు సరిగ్గా లేవని అన్నారు. నిద్రపోతున్నప్పుడు పైన నుంచి పెచ్చులు ఊడి పడుతున్నాయని బ్లైండ్స్ అవి పడగానే ఎవరో వచ్చారని ఆందోళన చెందుతున్నారని అన్నారు. గతంలో 150 మంది పిల్లలు ఉండేవాళ్లు ఇప్పుడు 35 మంది మాత్రమే ఉన్నారని, 35 మంది పిల్లలకు నలుగురు స్టాపు ఉన్నారని, బ్లైండ్ స్కూల్ చుట్టూ గుంపులు గుంపులు పిచ్చి మొక్కలు ఉన్నాయని, దోమల బెడద ఎక్కువగా ఉందని అన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి కనీసం ఆ పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని అన్నారు. స్కూల్‌లో మౌలిక వసతులు కల్పించకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

పిల్లలను తల్లిదండ్రులకు అప్పగింత

విశాలాంధ్ర-బాపట్ల రూరల్ : సూర్యలంక బీచ్ అవుట్ పోస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసులు సూర్యలంక సముద్రతీరంలో తిరుగుతూ ఉన్న ఐదుగురు ఒంటరి పిల్లలను గుర్తించారు. ఆ పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు గానీ, పెద్దలు గానీ ఎవరు లేకపోవడంతో అనుమానం వచ్చిన పోలీస్ వారు ఆ పిల్లలను విచారించగా వారి వివరాలు షేక్ హమీద్, షేక్ లాల్ జాన్ బాషా, తాటి తరుణ్, షేక్ ఇమామ్, తాటి భూషణం నాయుడు అని తెలిపారు. వీరు అందరు కూడా పన్నెండు సంవత్సరాల లోపు వారే కావడం గమనర్హం. అందరిది నల్లచెరువు, గుంటూరు టౌన్ అని తెలుసుకొని వారు ఇంటిలో ఎవరికి చెప్పకుండా సూర్యలంక బీచ్‌కి వచ్చినట్లు చెప్పారు. ఓపి పోలీస్ వారు వారి తల్లిదండ్రులను పిలిపించి బాపట్ల రూరల్ ఎస్సై సమక్షంలో వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఐదుగురు పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లలపై నిఘా ఉంచాలన్నారు. వారు ఏం చేస్తున్నారు ఎక్కడికి వెళ్తున్నారు ఎవరెవరుతో తిరుగుతున్నారు వంటి వాటిని గమనించుకుంటూ ఉండాలన్నారు. వారు చెడు అలవాట్లకు నేర్చుకున్న తరువాత వారిని మందలించే కంటే, ముందు నుంచి వారు చెడు అలవాట్లకు అలవాటు పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉంటుందని చెప్పారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను తనిఖీ చేసిన జాయింట్ డైరెక్టర్

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : కళాశాల ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వి.రామ జ్యోత్స్న కుమారి శనివారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థుల ప్రవేశం పెంచాలని, బాపట్ల చుట్టూ ప్రక్కల ఉన్న జూనియర్ కాలేజీ విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యార్థుల సంఖ్య పెంచాలని సూచించారు. అధ్యాపకులు రెగ్యులర్ తరగతులతో పాటు ఇంటర్నెట్ షిప్‌లో విద్యార్థులు అధికంగా హాజరు అగునట్లు చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఆన్‌లైన్ కోర్స్‌లలో ప్రతి విద్యార్థి చేరేటట్లు చూడాలని, నూతన విద్యా విధానం 2020 నిబంధనలకు అనుగుణంగా నైపుణ్య విద్య అందరికీ అందాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి విద్యార్థులు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు. కళాశాల తనిఖీపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.మాల్యాద్రి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీరు వృధా.. చోద్యం చూస్తున్న అధికారులు

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా తాగునీరు వృధా అవుతుంది. పైప్‌లైన్ పగిలిపోయి వృధాగా పోతున్న వైనం. గత రెండు రోజులుగా నీరు వృధాగాపోతుందని స్థానిక ప్రజలు తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా లీకైన పైపుకు మరమ్మతులు చేయట్లేదని ప్రజల ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు పర్యవేక్షించి వృధా అవుతున్న నీరును పరిరక్షించాలని, లీకైన పైపును మరమ్మతులు చేయాలని ప్రజలు కోరారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయండి

విశాలాంధ్ర-చీరాల : పనులలో వేగం పెంచి జగనన్న కాలనీలు త్వరితగతిన పూర్తి చేసి ఉగాది నాటికి లబ్ధిదారులకు అందించాలని చీరాల మండల తహశీల్దార్ జీవిగుంట ప్రభాకర్ అన్నారు. శనివారం చీరాల నగర్‌లోని జగనన్న కాలనీలను సందర్శించి నిర్మాణ పురోగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రభాకర్ మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ గృహాలు నిర్మించాలని, ప్రభుత్వం నిర్దేశించినట్లు ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తెయ్యి లబ్ధిదారులకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

నేడు చందోలులో స్పీడ్ సైకిల్ రేస్ పోటీలు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్మారక మెమోరియల్ రాష్ట్రస్థాయి స్పీడ్ సైకిల్ రేస్ పోటీలను ఈనెల 5వ తేదీన మండలంలోని చందోలు గ్రామంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రహదారుల డైరెక్టర్ షేక్ అహ్మద్ హుస్సేన్ తెలిపారు. శనివారం అయన మాట్లాడుతూ ఈ సైకిల్ రేస్ పోటీలను బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి ఆశీస్సులతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే వారు ముందుగా ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించి తమ ఆధార్ కార్డుతో పాటు ఇద్దరు సాక్షులను వెంట తీసుకురావాలని చెప్పారు. మొదటి బహుమతి రూ.20 వేలు ఎమ్మెల్యే కోన రఘుపతి, 2వ బహుమతి రూ.15 వేలు షేక్ అహ్మద్ హుస్సేన్, 3వ బహుమతి రూ.12 వేలు వైస్ ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు, 4వ బహుమతి రూ.10 వేలు జెడ్పీటీసీ గోవతోటి సురేఖ విజయ్, 5వ బహుమతి రూ.7 వేలు చందోలు సర్పంచ్ గౌరీ దేవి విజయ కుమారి మునీర్, 6వ బహుమతి రూ.5 వేలు అప్సర కూల్ డ్రింక్స్ ముజీబుల్ రహమాన్‌లు పోటీలో విజేతలుగా నిలిచిన వారికి అందజేస్తారని చెప్పారు. దాంతోపాటుగా విజేతలకు కరీముల్లా వెల్డింగ్ వర్క్స్ ప్రో: జుల్ఫఖాన్ బేగ్ షీల్డ్‌లను ప్రధానం చేస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.

కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడి

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : కోడి పందేలు నిర్వహిస్తున్న స్థావరంపై దాడులు చేశామని చందోలు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. శనివారం అయన మాట్లాడుతూ మండలంలోని చందోలు గ్రామ శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్నారనే సమాచారం అందడంతో శనివారం తమ సిబ్బందితో దాడి చేసి 14 మంది పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.3200 నగదు, 26 ద్విచక్ర వాహనాలు, 4 కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. వారి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా సరే చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని అట్టి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజశేఖర్ హెచ్చరించారు.

హైవేపై ప్రమాదాల నివారణకు చర్యలు

విశాలాంధ్ర-జె. పంగులూరు : బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు, హైవేపై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్టు పంగులూరు ఎస్ఐ కేకే తిరుపతిరావు ఒక ప్రకటనలో తెలిపారు. నో యాక్సిడెంట్ డే సందర్భంగా పంగులూరు మండల పరిధిలోని, 16వ జాతీయ రహదారిపై, గతంలో ప్రమాదాలు జరిగిన ప్రదేశాలను బ్లాక్ స్పాట్‌గా గుర్తించి, నూతనంగా డ్రమ్ములను ఏర్పాటు చేసి, రాత్రి సమయాల్లో కనిపించే విధంగా వాటిమీద రేడియం స్టిక్కర్లను అంటించినట్లు తెలియజేశారు. సరైన పత్రాలు లేని 40 మంది వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి, ఈ చలానా విధించడం జరిగిందని తెలియజేశారు. పంగులూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతో వినుకొండ పట్టణాన్ని బంగారు కొండ చేద్దాం

విశాలాంధ్ర-వినుకొండ: ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సహకారంతో కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు సమన్వయంతో వినుకొండ పట్టణాన్ని బంగారు కొండగా అభివృద్ధి చేయడమే ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి, కమిషనర్ బి.శ్రీనివాసులు అన్నారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు సాధారణ సమావేశం జరిగింది. పట్టణ అభివృద్ధిపై అజెండాలో పొందుపరిచిన నాలుగు అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా తిర్మానించినట్లు ప్రకటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరసరావుపేట రోడ్డులో మున్సిపల్ ఖాళీ స్థలం 22 ఎకరాల్లో గుడ్ విల్ పద్ధతిపై వ్యాపార సముదాయాల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు, పట్టణ నడిబొడ్డులో ఉన్న కూరగాయల మార్కెట్, మాంసం దుకాణాలు వివిధ రకాల వ్యాపార దుకాణాలన్నీ నరసరావుపేట రోడ్డులో మున్సిపల్ స్థలంలోకి తరలిస్తామని తెలిపారు. రూ.27.70 కోట్లతో తొమ్మిది బ్లాకుల్లో 246 షాపులు నిర్మించనున్నట్లు వివరించారు. ఆయా షాపుల యాజమాన్యాలను వ్యాపార వర్గాలను. సమన్వయ పరచి గుడ్ విల్ పద్ధతిపై అద్దె వేలం పాటలు నిర్వహిస్తామన్నారు. ముందుగా వారిని సమావేశం నిర్వహించి అవగాహన కల్పిస్తామన్నారు. నూతనంగా చేపట్టబోయే నిర్మాణాలలో అన్ని వసతులు ఉంటాయని వాహన పార్కింగ్. ప్రతి బ్లాక్ కు అనుసంధానంగా రోడ్లు తీర్చి దిద్దుతామని అన్నారు. వార్డుల్లో సమస్యలు.. ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ పాపసాని బ్రహ్మయ్య మాట్లాడుతూ పట్టణంలో ఆవులు సమస్య తీవ్రంగా ఉందని ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం జరుగుతుందని పార్కింగ్ చేసిన వాహనాలను పడగొడుతూ తీవ్ర నష్టం కలగజేస్తున్నాయని తక్షణం ఆవులను తరలించాలని ఆయన కోరారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజలను ఇబ్బంది పెడుతున్న కోతులు, కుక్కలను. పట్టి తరలిస్తున్నామని ఆ పని పూర్తికాగానే ఆవులను కూడా కోటప్పకొండలోని గోశాలకు తరలిస్తామని బదులిచ్చారు. సమావేశంలో పలువురు సభ్యులు పలు సమస్యలపై మాట్లాడారు. వైస్ చైర్మన్ రాజేష్ కన్నా. గాబ్రియేలు. కౌన్సిలర్లు. డి ఈ . వెంకయ్య మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పట్టణంలో ఎమ్మెల్యే స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

విశాలాంధ్ర-నరసరావుపేట : నరసరావుపేట పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు పట్టణ ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శనివారం ఉదయం నరసరావుపేట పట్టణంలో బైక్‌పై మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. పట్టణంలోని 25వ వార్డు పెద్ద చెరువు ప్రాంతం నుంచి 35వ వార్డు బరంపేట వరకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి బైక్‌పై పర్యటించి పారిశుద్య కార్యక్రమాలను, డ్రైన్లను, వీధుల్లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలో కన్నా ఇప్పుడు పట్టణంలో పారిశుధ్యం మెరుగుపడిందని అన్నారు. పట్టణంలోని నాలుగు డివిజన్లో ప్రతివారం రెండు రోజులు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపడతామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అన్నారు. పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచేందుకు పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అలరించిన శ్రీ వేద హైస్కూల్ సైన్స్ ఎక్స్‌పో

విశాలాంధ్ర-పొన్నూరు : శ్రీ వేద హైస్కూల్‌లో సైన్స్ ఎక్స్‌పో సర్ సీవీ రామన్ కాంతి మద ప్రయోగాలు చేసినందున రామన్ ఎఫెక్ట్‌ను ధ్రువీకరించిన రోజైన ఫిబ్రవరి 28కు గుర్తుగా స్థానిక వేద హైస్కూలు ప్రాంగణంలో శనివారం సైన్స్ ఎక్స్‌పో జరిగింది. సైన్స్ ఎక్స్‌పోను మండల విద్యాశాఖ అధికారి రుద్రపాటి శోభా చంద్ ప్రారంభించారు. ఎక్స్‌పోలో విద్యార్థులు 120 ప్రయోగాలను ప్రదర్శించడం జరిగింది. సందర్భంగా శోభా చంద్ మాట్లాడుతూ సైన్స్ ఎక్స్‌పోలు పెట్టడం ద్వారా వారిలో దాగి ఉన్న సృజనాత్మక శక్తి వెలికితీయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వేద హైస్కూల్ డైరెక్టర్ అంబటి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ అంబటి ఏడుకొండలు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ విద్య అమలుకు కృషి

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : ఎత్తిపోతల గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో వచ్చే ఏడాదికి ఇంటర్మీడియట్ విద్యను ప్రవేశపెట్టేలా కృషి చేస్తానని మాచర్ల జడ్పీటీసీ సభ్యుడు మల్లుస్వామి అన్నారు. శుక్రవారం రాత్రి ఎత్తిపోతల గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లుస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేస్తున్నట్లు తెలిపారు.

గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని పల్నాడు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని, మండల ప్రత్యేక అధికారిని లోతేటి వరలక్ష్మి అన్నారు. మిషన్ శుభకృతిలో భాగంగా మండలంలోని శానంపూడి సచివాలయం, చెత్త సేకరణ కేంద్రాన్ని ఎంపీడీవో సీతారామయ్యలతో కలసి శనివారం ఆమె పరిశీలించారు. హరితరాయబారులతో సమావేశాన్ని నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. చేతులకు గ్లౌజులు, యూనీఫాం కావాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని హరితరాయబారులు కోరగా స్పందించిన ప్రత్యేక అధికారిని పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిదుల నుంచి వెంటనే జీతాలు చెల్లించాలని కార్యదర్శికి తెలిపారు. అనంతరం హరితరాయబారులతో కలిసి తేనీరుని సేవించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రతి రోజు బయోమెట్రిక్ వేయాలని, మూమెంట్ రిజిష్టర్ నిర్వహించాలని తెలిపారు. గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని చేపట్టిందని, స్వచ్ఛ సంకల్పంలో ప్రతిఒక్కరూ పాల్గొని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉంచుకొనుట కోసం తడి, పొడి చెత్తను వేరు చేసి క్లాప్ మిత్రాలకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు మొనపాటి శ్రీనివాసరావు, చింతా పేరయ్య, ఈఓపిఆర్డి పొట్టేపాలెం సుగుణ, కార్యదర్శి ముంద్రు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-చీరాల : ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో అప్రమత్తతో వ్యవహరించాలని, ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని వెబ్ కాస్టింగ్ ద్వారా చిత్రీకరించడం జరుగుతుందని ఆర్డీవో సరోజిని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల వెబ్ కాస్టింగ్ శిక్షణా కార్యక్రమం శనివారం చీరాల పురపాలక సంఘంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సరోజిని మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించేందుకు చీరాల ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఈశిక్షణలో పాల్గొన్నారని, విద్యార్థులకు సాంకేతిక నిపుణులు వెబ్ కాస్టింగ్ ఎలా మానిటరింగ్ చేయాలి, రికార్డింగ్ చేసే విధానం, స్టోర్ చేయటం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారని అన్నారు.